విశాలాంధ్ర
శ్రీకాకుళం
బుధవారం 21, మే 2025

అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటలో పర్యావరణ పరిరక్షణ సంఘం మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతలో భాగంగా జీవ వైవిధ్యానికి ఎనలేని ప్రాధాన్యత ఉందని అన్నారు. జీవ వైవిధ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని నేతలు పేర్కొన్నారు. మొక్కలు, వృక్షాలు, నదులు, నీటి వనరులు, పక్షులు, క్రిమికీటకాలు తదితర జీవులు, నీటి వనరులు అన్ని కాపాడాల్సిన బాధ్యద ఉందని పేర్కొన్నారు. అప్పుడే పర్యావరణం సమతుల్యంగా ఉంటూ జీవకోటికి ప్రయోజనాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.కృష్ణమూర్తి, రంగారావు, సుందరరావు, బత్తుల శంకరరావు, రంగనాథం, మజ్జి అంభికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా 25వ మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర-మెలియాపుట్టి/పాతపట్నం: నియోజకవర్గ కేంద్రంలో జూన్ 11, 12, 13వ తేదీలలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా 25వ మహాసభలను నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. పాతపట్నం మండల కేంద్రంలో ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నాడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సమ సమాజ స్థాపనే ధ్యేయంగా బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బానిసత్వంలో మగ్గుతున్న దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యమే లక్ష్యంగా 1925 డిసెంబర్ 26న భారత గడ్డమీద ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్‌లో పురుడుపోసుకుందని, పొత్తిళ్లలోనే పోరాటాన్ని పునికి పుచ్చుకొని అనేక కుట్ర కేసులు, నిర్బంధాలు, నిషేధాలను ఎదుర్కొని భారత స్వాతంత్ర సంగ్రామంలో అశేషమైన త్యాగాలు చేసి అగ్రభాగాన సిపిఐ నిలిచిందన్నారు. 32మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి ఆలోచన పన్నుతుందని, కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కు పూర్తిస్థాయిలో సొంత గనులు కేటాయించకుండా ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేయడానికి శత విధాల ప్రయత్నం చేస్తుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటుచేసి గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని, జీడీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని, వంశధార రిజర్వాయర్ పూర్తిచేసి ఇచ్చాపురం వరకు నీరు అందివ్వాలన్నారు. అదేవిధంగా సొంత ఇల్లు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చెప్పున్న ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేక అంశాలపై మాట్లాడారున్నారు. వచ్చే జూన్ నెలలో పాతపట్నంలో జరగనున్న మహాసభలలో జిల్లాలోని రైతులకు సాగునీటి కల్పనతో పాటు వివిధ ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పార్టీపరంగా తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పత్రిక సమావేశ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ తోపాటు సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, పాతపట్నం సిపిఐ పార్టీ నాయకులు ఆదినారాయణ ఆచారి, మోహన్ రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

విశాలాంధ్ర-పలాస: రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కార్మికులకు 26 వేలు కనీస వేతనాలు అమలు చేయాలని, లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత సమ్మె వచ్చే నెల 9 కి వాయిదా వేసిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మంగళవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద కార్మిక రైతు సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్ రావు, ఏ ఐ సి సి టి యు జిల్లా నాయకులు కే దుష్యంత్, ఎన్ గణపతిలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు భద్రతా చట్టం చేయాలని, స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్మిక వ్యతిరేక, రైతు, ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని డిమాండ్ చేశారు. దేశ పరిస్థితులు దృష్ట్యా విశాల దృక్పధంతో మంగళవారం జరగవలసిన సమ్మె వాయిదా పడిన జులై 9 న విజయవంతంగా సమ్మె నిర్వహిస్తామని తెలిపారు.కార్మిక, ప్రజా సమస్యలు పట్ల ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు.దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేసి, ప్రజలను మోసగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ టి అజయ్ కుమార్,జీడి రైతులు టి రాజు,సురేష్,కాష్యూ లేబర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్సులు శిస్టు గోపి, అంబటి ఆనంద్, ఏ ఐ సి సి టి యు నాయకులు కె లోకనాదం, పి నాగేశ్వరావు, ఏ పి రైతు సంఘం నాయకులు కె హేమసూదన్, కె బాలాజీ,డి కామేసు సిపిఎం కార్యకర్తలు ఎన్ ధిల్లేశ్వరి, కె సుహాసిని,ఆటో యూనియన్ నాయకులు యస్ కె బషీర్, లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో సత్తాచాటిన 'మానస'కి సత్కారం

- సత్కరించిన సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్
- మరోసారి ప్రయత్నించి ఉన్నత శిఖరాలకి చేరుకోవాలని ఆకాంక్షించిన సునీల్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఇటీవల విడుదలైన సివిల్ సర్వీసు ఫలితాలలో 975 ర్యాంకు సాధించిన శ్రీకాకుళం జిల్లాకి చెందిన దళిత మహిళ డాక్టర్ రావాడ సాయి మోహిని మానసను పలువురు అభినందిస్తున్నారు. సివిల్స్ లో సత్తా చాటిన సాయి మోహిని మానసను సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఏఐమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను, దళిత జెఏసి నేత డా.కంఠ వేణుల ఆద్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో దళితుల ధైర్యం పి.వి.సునీల్ కుమార్ సాయి మోహిని మానసను సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువతో సత్కరించి మనస్ఫూర్తిగా ఆయన అభినందించారు. మరోసారి సివిల్స్ రాసి ఇంకా మెరుగైన ర్యాంకు సాధించి ఉన్నత శిఖరాలకి చేరుకోవాలని ఈ సందర్భంగా సునీల్ కుమార్ ఆకాంక్షించారు. ఏ సహాయం కావాలన్న తాను చేయడానికి సిద్ధంగా ఉన్నానని,ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని సాయి మోహిని మానసకి సునీల్ కుమార్ సూచించారు. ఏఐమ్ నాయకులు అప్పారావు, చిన్న దేముడు, రాజశేఖర్, భోగేష్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ : ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గం కేంద్రంపాతపట్నంలో మంగళవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతన గృహం వద్ద మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ముందు గా పార్టీ జెండాను కార్యకర్తలతో కలిసి ఎగురవేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తి శేషులు మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన పూల మాలలు వేసిఘన నివాళలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అర్పించారు. మినీ మహానాడు సభలో భాగంగా పిల్లలుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సభనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలు పార్టీఅని కార్యకర్తలకు, ప్రజలకు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న సంవత్సర కాలంలో 650 కోట్ల రూపాయిలతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే కొనియాడారు. పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి కోసం మనందరం కలసి కృషి చేద్దామని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు మరణించినట్లయితే సొంత నిధుల నుండి మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.50వేలు రూపాయిలును ప్రమాద బీమాగా అందజేయునున్నానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకం నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలనుఈ సందర్భంగా సన్మానించారు. నియోజకవర్గ స్థాయిలో మండలాల వారిగా పలు అభివృద్ధి కార్యకలాపాలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, కె యస్ యస్ సభ్యులు,గ్రామ కమిటీలు, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, అలాగే అనుబంధ కమిటీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుజాతను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలి

విశాలాంధ్ర-మందస : కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న బైపల్లి సుజాత ఆపరేషన్ అనంతరం త్వరగా కోలుకోవాలని మండలం గెడ్డవూరు గ్రామస్తులు ఆకాంక్షించారు. వైజాగ్ ప్రైవేట్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న సుజాతను వైద్య ఖర్చులు కోసం గ్రామస్తులు నుంచి సేకరించిన 1,01300 రూపాయలను ఆమె భర్త బైపల్లి రవికి అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పిచ్చుక. కిరణ్, శ్యాంసుందర్ రావు తదితరులు విశాఖపట్నం హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, పరామర్శించారు. ఎర్రముక్కాం గ్రామానికి కోడలుగా వెళ్లిన సుజాత గెడ్డవూరు ఆడపడుచు కావడంతో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసారని ,వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇప్పటిదాకా సుమారు ఆరు లక్షల ఖర్చు అయిందని పూర్తి స్థాయిలో వ్యాధి నయం అయ్యేందుకు మరో ఐదు లక్షల వరకు అవసరం ఉందని వైద్యులు చెప్పడంతో బాధిత కుటుంబ సభ్యులు దాతల సాయాన్ని కోరారు. సాయం అందించాలనేవారు 6303094008 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని బాధితరాలి భర్త కోరారు.

నేడు మినీ మహానాడు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు బుధవారం నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ నేతృత్వంలో నిర్వహించనున్నారని పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎమ్మెల్యే రవికుమార్ అధ్యక్షతన కొర్లకోట రోడ్డు లో ఉన్న కళ్యాణ మండపంలో మినీ మహానాడు నిర్వహిస్తారని అన్ని స్థాయిల టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు హాజరుకావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆముదాలవలస పట్టణం, పొందూరు, సరుబుజ్జిలి, ఆముదాలవలస, బూర్జ మండలాలకు చెందిన సర్పం చులు ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు జడ్పిటీ సిలు ఎంపీపీలు పార్టీ వివిధ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు హాజరుకావాలని కోరారు. క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, కుటుంబ సాధికార సారథులు మినీ మహానాడులో పాల్గొవాలని కోరారు.

అందని గౌరవ వేతనంతో ఎంపీటీసీ ఆవేదన

విశాలాంధ్ర-జలుమూరు: ఏడాది పైబడి ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కూడా నేటికీ అందకపోవడం బాధాకరమని మండల కేంద్రం సారవకోట మండల ప్రాదేశిక సభ్యులు మండల ఉపాధ్యక్షులు గుణుపూర్ రామారావు ఆవేదన వ్యక్తపరిచారు. గౌరవంగా ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనాన్ని సకాలంలో అందకపోవడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి గౌరవ వేతనాలు అందజేయాలని కోరారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులుగా కేశవరావు

విశాలాంధ్ర-పోలాకి : మండలంలో తహశీల్దార్ కార్యాలయం నందు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులుగా తొండంగి కేశవరావును తీర్మానించి ఎన్నుకున్నట్లు సంఘ అధ్యక్షులు కేశవరావు తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావుకు వీఆర్ఏలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధక్ష్యులుగా బోనెల రమణ, కార్యదర్శిగా డొంకాన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-పోలాకి: తెలుగు ప్రజలు ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహానాయకులు ఎన్టీ రామారావు అని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తి శేషులు శ్రీ నందమూరి తారక రామారావు 102వ జన్మదినం రానున్న మే 28వ తేదీ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అధ్యక్షుతన మంగళవారం ఈదులవలస జీఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థపక అధ్యక్షలు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు, మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలు వేసి నివాళు లు అర్పించారు , అనంతరం ఇటీవల కాలంలో మరణించి పార్టీ నాయకులకు సంతాపం వ్యకం చేసి మౌనం పాటించారు. అనంతరం పార్టీ మరియు నియోజకవర్గ అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమలపై చర్చించి 8 అంశాలను అందరి ఆమోదంతో తీర్మానం చేసి కేంద్ర పార్టీ కార్యాలయం కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎన్టీఆర్ మహనీయులని ఆయన తెలుగు ప్రజల అభివృద్ధికి, ఎదుగుదలకు అనునిత్యం పోరాటం చేసి తెలుగువారికీ సత్తను ప్రపంచానికి పరిచయం చేశారు అని, ప్రతీ ఒక్కరు కూడా పార్టీ విధానాలు పాటిస్తూ పార్టీ అభివృద్ధికి సహకరించాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీ నాయకులు, మహిళా కమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అసిరిపోలమ్మ గుడిలో చోరీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలోని ముద్దాడ శ్రీ అసిరిపోలమ్మ తల్లి గుడిలో సోమవారం అర్థరాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముద్దాడ నుంచి రుప్పపేట వెళ్లే రోడ్డులో ఉన్న ఈ గుడి తలుపులకు ఉన్న తాళాలను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. కిలోన్నర వెండి, ఒక తులం బంగారంతో పాటు హుండీలోని సుమారు రూ.15 వేలను దొం గలు అపహరించుకుపోయారు. గ్రామానికి చెందిన బెండి రామారావు మంగళవారం ఉదయం అమ్మవారి దర్శనానికి వెళ్లగా.. తలుపులు తెరిచి ఉండటాన్ని చూసి ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హిరమండలంలో మైనర్ బాలికపై లైంగిక దాడి

ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసిన ఎస్సై

విశాలాంధ్ర-హిరమండలం : హిరమండలం మండలం భగీరథపురం గ్రామంలో 15 సంవత్సరాల మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మైనర్ బాలిక తల్లిదండ్రులు వెంటనే హిరమండలం పోలీసువారికి సమాచారం అందివ్వగా మైనర్ బాలిక పై లైంగిక దాడి చేసిన నిందితుడి పై బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం పరిధి ప్రకారం నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని హిరమండలం ఎస్సై మహమ్మద్ యాసిన్ మంగళవారం విశాలాంధ్ర ప్రతినిధికి తెలిపారు. అలాగే నిందితుడిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ యాసిన్ తెలిపారు.

కవిటి ఎంపీడీవోగా విశ్వేశ్వరరావు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వి.విశ్వేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన లావేరు మండలం ఈవోపీఆర్డీ (డిప్యూటీ ఎంపీడీవో) గా పనిచేస్తూ ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతులలో ఎంపీడీవోగా ఈ నెల 17న తేదీన జాయిన్ అయ్యారు. మంగళవారం బాధ్యతుల స్వీకరించడంతో ఆయనకు ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

గ్రేడ్-5 కార్యదర్శిగా హరీష్

విశాలాంధ్ర-కవిటి: కవిటి పంచాయతీ సచివాలయం-1 లో డిజిటల్ అసిస్టెంట్(గ్రేడ్-6 కార్యదర్శి) గా పని చేస్తున్న గన్ని హరీష్‌కు గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి లభించింది. ఆయన కవిటి మండలం దూగానపుట్టుగ సచివాలయంకు పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను కవిటి ఈవో జి. వీరభద్రస్వామి, సచివాలయ సిబ్బంది అభినందించారు.

ఆకాశంలో అద్భుతంగా ఇంద్ర ధనస్సు... ప్రజలు ఆనందం

విశాలాంధ్ర-జలుమూరు: మంగళవారం ఆకాశంలో అద్భుతంగా ఇంద్రధనస్సు ఏర్పడడం ప్రజలు తిలకించి ఎంతో ఆనంద పడ్డారు. ఒకవైపు చిన్నపాటి వర్షం మరోవైపు ఎండ ఎక్కడ ఉందో ప్రకృతి వాతావరణంలో ఆకస్మిక మార్పు ఏర్పడడంతో అద్భుతంగా ఇంద్రధనస్సు కనిపించింది. ఇటువంటి అద్భుతాలు పకృతిలో తప్ప ఇతరులు గాని బయట గాని లభించదని పలువురు అంటున్నారు. ఎంతో ఆనందంగా కనిపించిన ఏడు రంగుల ఇంద్రధనస్సులో ప్రజలు తిలకించి ఆనందపడ్డారు.

ఉపాధి వేతనదారుడికి గాయాలు

విశాలాంధ్ర-నందిగాం: మండలం పెద్దలవునిపల్లి గ్రామానికి చెందిన ఉపాధి వేతనదారుడు పిలక శ్రీరాములు గాయపడ్డారు. ఏపీవో నాగరాజు చెపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీరాములు అందరిలాగానే మంగళవారం ఉపాధి పనులు చేయడానికి గ్రామ సమీపంలో ఉన్న తోటబందకి వెళ్లారు. వర్షం కురవడంతో ఇంటికి వస్తున్న సమయంలో ఆరి పడిపోయారు. క్షతగాత్రున్ని టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఏపీఆర్డీసీలో పద్మావతి విద్యార్థికి స్టేట్‌లో 4వ ర్యాంక్

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి, ఆవల భవాని ప్రసాద్ ఏపీ ఆర్డిసి లో రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించారని కళాశాల డైరెక్టర్, సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో భవాని ప్రసాద్ ఈ ర్యాంకు సాధించారని అన్నారు. రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించిన భవాని ప్రసాద్ కు కళాశాల, చైర్మన్, పల్లి సూరిబాబు, డైరెక్టర్, సిహెచ్ దుర్గాప్రసాద్, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

హెల్పింగ్ హ్యాండ్స్ వితరణ

విశాలాంధ్ర-రణస్థలం: మండలం రణస్థలం గ్రామంలో నివసిస్తున్న కొమ్మొజు నరేష్ వికలాంగుడుకు నడవటానికి ఇబ్బందిగా ఉందని తెలుసుకుని హెల్పింగ్ హాండ్స్ రణస్థలం సభ్యులు అందరూ కలిసి మంగళవారం నడవటానికి ఉపయోగంగా ఉన్న వాకింగ్ స్టిక్స్ రెండు ఇవ్వడం జరిగింది. అందుకు వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ రణస్థలం సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుంటే ఎలా..?

- ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్ వీ రమణమూర్తి, జి.రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జాతీయ విద్యా విధానం 2020లో దేశం అంతటా మాతృభాషలకు ప్రాధాన్యత పెంచుతూ ఉంటే తెలుగు రాష్ట్రంలో మాత్రం మాతృభాషకి మంగళం పాడేటట్లు ఇక్కడ పాలకుల ఆలోచన చేస్తున్నారని, తెలుగు రాష్ట్రం లో తెలుగు మీడియం లేకపోవడం దారుణం అని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్ వీ రమణ మూర్తి, జి.రమణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ భాషలో చదువుకోవాలన్నది విద్యార్థి ఇష్టమని ఐత్యకమని అలా తెలుగు భాషలో తెలుగు రాష్ట్రంలో తెలుగు భాషలో చదువుకోవడానికి అవకాశం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మాతృభాషలోనే చదివితే పిల్లలు సృజనాత్మకత పెరుగుతుందని, మనో వికాసం అభివృద్ధి చెందుతుందని ఎన్నో పరిశోధనలు నిరూపిస్తున్నప్పటికీ తెలుగు రాష్ట్రంలో మాత్రం తెలుగు మీడియం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తుందన్నారు. తెలుగు మీడియం కూడా సమాంతరంగా ఉండటం వల్ల ఎక్కువ టీచర్ పోస్టులు నియమించాల్సి వస్తుందని తద్వారా ఆర్థిక భారం పెరగనుందని పాలకవర్గం ఒక్క ఇంగ్లీష్ మీడియం మాత్రమే కొనసాగిస్తూ తెలుగు మీడియంను అటకెక్కించే కార్యాచరణ చేస్తుందన్నారు. ఇది ఎంత మాత్రం తగదని తెలుగు మీడియం కూడా కచ్చితంగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

- జిల్లాలో మైనింగ్ పై ఎప్పటికప్పుడు తనిఖీలు జరపాలి
- జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ సమగ్ర సమీక్ష

విశాలాంధ్ర-శ్రీకాకుళం : "ఐవిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రజలకు నేరుగా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ప్రభుత్వ సేవలపై ప్రజలు ఇచ్చే సమాధానం ప్రాతినిధ్యం కలిగి ఉంటుంది. అందుకే ప్రతి శాఖ బాధ్యతతో స్పందించాలి," అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అభివృద్ధిపై ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి విస్తృత సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్, ఎమ్జిఎన్ఆర్ఈజీఎస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖలతోపాటు మైనింగ్, పీఎం సూర్య ఘర్, ప్రధానంగా రీ సర్వే, కోర్టు కేసులు, అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

343 ఫిర్యాదులు గడువు మించాయి... జిల్లాలో ఇప్పటివరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 61,048 ప్రజా ఫిర్యాదులు నమోదుకాగా, వాటిలో 343 ఫిర్యాదులు గడువు మించాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల్లో పెండింగ్ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

ఎన్నార్ఈజీఎస్ పనుల్లో అసమానతలు... మండలాలవారీగా పనుల పురోగతిలో తేడాలు కనిపిస్తున్నాయని, కొన్ని మండలాల్లో 90 శాతం పనులు పూర్తవుతుండగా మరికొన్నింటిలో 50 శాతం కూడా చేరలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్నది వర్షాకాలం కాబట్టి వెంటనే నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులను డ్వామా అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

- రెవెన్యూ అంశాలపై సమీక్ష : 22(ఎ) రికార్డుల స్వచ్ఛీకరణ, వివిధ శాఖలతో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల స్థితిగతులు, ముఖ్యంగా వంశధార నదిపై హై లెవల్ బ్రిడ్జి నువ్వలరేవు-మచిలీలపేట రహదారి నిర్మాణాలకు సంబంధించిన అడ్డంకులపై చర్చించారు. నువ్వలరేవు ప్రజలు ఎక్కువ పరిహారం కోరుతుండటంతో, పలాస ఆర్డీఓ, వజ్రపుకొత్తూరు తహసీల్దార్, శ్రీకాకుళం ఎస్.ఇ (ఆర్ అండ్ బి) సంయుక్త సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా, లావేరు, ఎచ్చెర్ల మండలాల్లో యూనివర్సిటీ స్థాపనకు 30-40 ఎకరాలు, హైడ్రో కార్బన్ కంపెనీ స్థాపనకు 2000 ఎకరాల భూమిని గుర్తించాలని, అలాగే ఏపీఐఐసీ భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, నియంత్రణలేని గ్రానైట్ తవ్వకాలపై కలెక్టర్ స్పందించారు. జిల్లా మైనింగ్ శాఖ కలిసివచ్చి అక్రమ మైనింగ్‌ను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డివిజనల్ మైనింగ్ కార్యాలయం, జిల్లా మైనింగ్ కార్యాలయం మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లాలోని అన్ని గ్రానైట్ క్వారీల తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య, శానిటేషన్, పథకాలు కాలానుగుణ వ్యాధుల నివారణ, నీటి నమూనాల పరిశీలనపై వైద్య శాఖను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకంలో బ్యాంకులు, కాంట్రాక్టర్ల వద్ద ఉన్న పెండింగ్‌లను తొలగించాలన్నారు. ఐసిడిఎస్ పథకంలో నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేయాలి అన్నారు.జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఆయుష్ శాఖ, అరసవల్లి ఎండోమెంట్ అధికారి సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో ఉప కలెక్టర్ పద్మావతి, డీఆర్వో వెంకటేశ్వరరావు, డీపీఓ భారతి సౌజన్య, సీపీవో ప్రసన్న లక్ష్మి, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

క్వారీ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే చర్యలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : క్వారీ నిర్వహణలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, లేనట్టయితే చర్యలు తప్పవని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాలుప్రత్యూష అన్నారు. మండలం లోని ముద్దాడ, కొంగరాం పంచాయతీల్లోని క్వారీలను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ రెండు క్వారీలకు అనుమతులు లేని కారణంగా నిలిచిపోయాయని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్నారని ఆర్డీవో చెప్పారు. అవసరమైన అన్ని నిబంధనలు పాట ిస్తేనే అనుమతులు ఇస్తా మన్నారు. క్వారీ విస్తీర్ణం, గతంలో ఏ మేరకు తవ్వ కాలు జరిగాలు 6 ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశాలను ఆమె పరిశీలించారు. తహసీల్దార్ బి.గోపాల్, ఎస్ఐ ఎస్. సందీప్కుమార్ పాల్గొన్నారు.

టీడీపీకి కార్యకర్తలే బలం.. పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు చౌదరి బాబ్జి

విశాలాంధ్ర - పలాస : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పలాస నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గం పరిశీలకులు చౌదరి బాబ్జి, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీలు అన్నారు. మంగళవారం పలాస టిడిపి కార్యాలయంలో మినీ మహానాడు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టిడిపి పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కోటను ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఏడాది కాలంలోనే కోట్లాది రూపాయలు ఎమ్మెల్యే గౌతు శిరీష మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా నియోజకవర్గం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో సంస్కరణలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుందని, ఇది పేదల పార్టీ అని అన్నారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు. పహల్గాం మృతులు మరియు ఆపరేషన్ సిందూర అమర జవనులుకు నివాలలు అర్పిస్తూ తీర్మానం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రదాబాబు నాయుడు గారు, గౌ. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నారా లోకేష్ , విద్యా శాఖామాత్యులు, కె. రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన శాఖ మంత్రి, . కె. అచ్చెన్నాయుడు , రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి, శాసనసభ్యురాలు గౌతు శిరీష ను అభినదిస్తూ తీర్మానం చేశారు. అలాగే. సాగు -త్రాగునీటి వనరుల అభివృద్ధి పై,జీడి-కొబ్బరి పంటలకు మద్దత్తు ధర ,సుదూర సముద్ర తీరప్రాంతం పలాస నియోజకవర్గంలో మత్స్యకారుల సంక్షేమం, వారి అభివృద్ధి తో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధి,సమగ్ర గిరిజన అభివృద్ధి - ఐటీడీఏ ఏర్పాటు,ప్రతిపాదిత ఎయిర్పోర్టు నిర్మాణానికి, నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు, పారిశ్రామిక పార్కు ఏర్పాటు, విద్యా సౌకర్యాలను మరింత విస్తృత పరచడానికి అవసరమైన ప్రతిపాదను ఆమోదానికై వైద్య సౌకర్యాలను మరింత విస్తృత పరచడానికి అవసరమైన ప్రతిపాదను ఆమోదానికై రాజకీయ తీర్మానాలు చేయగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, విటల్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, కొండే నరసింహం, దడియాల నరసింహులు, సవర రాంబాబు, బావన దుర్యోధన, దాసరి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

కిల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉంటేనే సర్వం సుభిక్షం

మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు

గ్రామ దేవతకు మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - మందస : గ్రామ దేవత కిల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉంటేనే సిద్ధూరు ప్రజలు సుభిక్షంగా ఉంటారని, ఆ తల్లి ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉన్నారని, ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి సమాజం నెలకుంటుందని వైసిపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం మందస మండలం సిద్దిగాంలో కిల్లమ్మ తల్లి గ్రామదేవత ఉత్సవాల సందర్భంగా గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు ఈ జాతరలో పాల్గొన్నారు. మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్ గ్రామ దేవత కిల్లమ్మ తల్లి ప్రాంగణానికి మాజీ మంత్రిని సాదరంగా ఆహ్వానించగా.. గ్రామదేవత కిల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు డాక్టర్ అప్పలరాజు చేసి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని, పూర్వకాలం నుంచి ప్రతి గ్రామంలో గ్రామ దేవతలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. గ్రామానికి ఎలాంటి అరిష్టం జరగకుండా, ప్రజలు ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకోవడంతో అంతా మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సిద్దిగాం గ్రామ సర్పంచ్ జి.వెంకటరమణ ఆహ్వానం మేరకు డాక్టర్ అప్పలరాజు ఆతిథ్యాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టి, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ యాదవ్, వైసిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, పలాస - కాశీబుగ్గ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, మందస మండలం నాయకులు అగ్గున సూర్యారావు, దల్లి జానకి రెడ్డి, వీర గున్నమ్మ పురం గ్రామ సర్పంచ్ కర్రీ గోపాల్, కుంటికోట సర్పంచ్ దుంపల వైకుంతరావు, కొత్తపల్లి ఎంపీటీసీ కర్రీ తిరుమల వెంకట్రావు, వైసీపీ సీనియర్ నాయకులు కుర గౌడ, చింతాడ గణపతి, మందస సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణమూర్తి, జి టి ఆర్, మట్ట ఆనంద్ యాదవ్, పలాస పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతాడ మాధవరావు, కుంటికోట సర్పంచ్ దుంపల వైకుంతరావు, పితాతోలి మాజీ సర్పంచ్ బాడ జగన్నాయకులు, సిద్దిగాం వైసీపీ సీనియర్ నేత వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో నేల సారవంతం

కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు

విశాలాంధ్ర - కవిటి : పచ్చిరొట్ట, కట్టిజ నుముతో నేల సారవంతంగా మారుతుందని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం బెజ్జి పుట్టుగ రైతు సేవా కేంద్రం వద్ద స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణ స్వామి, మాజీ జడ్పీటిసి సభ్యులు పొందల కృష్ణారావు లతో కలిసి రైతులకు కట్టిజనుము, పచ్చిరొట్ట విత్త నాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహా యకులు అమూల్య మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు ముందు వీటిని సాగు చేయడం ద్వారా పంటకు రసాయిన ఎరువులు వాడకం తగ్గించవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో రైతులు పొందల ప్రసాద్, రవి స్వామి, పొందల నారాయణ మూర్తి, సమల్లా సంపత్, సత్యనారాయణ, బాలయ్య, బొడ్డ రామ్కుమార్ పాల్గొన్నారు.

మా వారసత్వ భూమిని ఇప్పించండి



విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మండలం కాపుగోదాయ వలస గ్రామంలో సర్వేనెంబర్ 207-7 లో 22 సెంట్లు తన భూమిని ఇప్పించాలని రైతు సైన. ఆదినారాయణ కోరుతున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళ వారం అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని గ్రామానికి చెందిన బన్నాడ.వీరస్వామి, సింహాచలం, వరహాలు, అంగ శంకర్రావు, అంగ రాజారావు ఆక్రమించు కున్నారని అన్నారు. కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో తన భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించగా ఆక్రమించు కున్న వ్యక్తులు దౌర్జన్యంగా తనపై దాడి చేసి, భూమి మీదకు వస్తే చంపేస్తా అంటూ బెదిరిస్తున్నారని ఆదినారాయణ వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్కు, ఎస్పీకి ఫిర్యాదు చేసానని అన్నారు. నా భూమి నాకు రాకపోతే ఆత్మహత్య శరణ్యమని ఆదినారాయణ అంటున్నారు. దీనిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

కొనసాగుతున్న ఏపీఈఏపీ సెట్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి ఏపీ ఈఏపీ సెట్ -2025 కొనసాగుతోంది. ఈ నెల 19న ప్రారంభమైన ఈ పరీక్షలు 27వ తేదీ వరకు కొనసాగుతాయి. మొదటి రెండు రోజులు బైపీసీ స్ట్రీమ్లో అగ్రికల్చర్, ఫార్మసీలో ప్రవేశానికి సెట్ జరిగింది. జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. మంగళవారం రెండు షిప్ట్ కలిపి శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) లో 560కు 511 మంది, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో 341కు 328 మంది హాజరయ్యారు.

వైశాఖ మంగళవారం అమ్మను దర్శించిన వందలాది భక్తులు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో సారవకోటలో వైశాఖమాసం నాలుగో మంగళ వారం గ్రామ ములో కొలువై యున్న శ్రీ స్వర్ణమని అమ్మవారుని అలాగే గ్రామ పొలిమేరలో ఉన్న ఉజ్జయిని మహం కాళి అమ్మవారి వందలాది భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మను తల్లదనం కోసం వారాలిగా గ్రామస్తులు ప్రకటించుకొని వందలాది మహిళలు వెళ్లి అమ్మకు ఘటాలతో నీళ్లు వేసి చల్లదనం చేయడం అలవాయితీగా వస్తుంది. అదే విధంగా మంగళవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. పండగ వాతావరణం అమ్మవారి ప్రాంతం కనిపించింది.

ఐసెట్ ఫలితాల్లో సంస్కారభారతి ప్రతిభ

విశాలాంధ్ర - సోంపేట : మంగళవారం విడుదలైన ఏపీ ఐసెట్ ఫలితాల్లో సోంపేట సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రతిభ సాధించారు. ఈ మేరకు కళాశాల యాజమాన్యం ర్యాంకులను ప్రకటించారు. సోంపేటకు చెందిన వూనా వర్షిణి 94వ ర్యాంకు, బొరివంకకు చెందిన బల్లెడ కీర్తన 1893వ ర్యాంకు, కంచిలికి చెందిన నల్లా అక్షయ పరిమళ 3630వ ర్యాంకు, బొరివంకకు చెందిన బొడ్డ సృజన 4095 ర్యాంకు, బెలగాంకు చెందిన మద్దిల రమణ 4778వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ వై.దేవరాజు, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు, ప్రిన్సిపాల్ బి.శ్రీరామ్మూర్తి, ఏఓ పాపారావు తదితరులు అభినందించారు.

శాఖ గ్రంథాలయంలో ఇండోర్ క్రీడలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబమ్మాలి శాఖ గ్రంథాలయంలో మంగళవారం ఇండోర్ క్రీడలు నిర్వహించారు. స్థానిక గ్రంథాలయ అధికారి కే కృష్ణారావు ఆధ్వర్యంలో క్యారం బోర్డ్, లెమన్ స్పూన్ ఆటలు ఆడించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకులు బాబురావు, తాటకులు విద్యార్థులు ఉన్నారు.

కొత్తూరు టీడీపీ అధ్యక్షపదవి మాధవ్కేనా ?...

విశాలాంధ్ర - కొత్తూరు : ఈనెల 27 తేది న జరగ నున్న టీడీపీ మహానాడుకు ముందు ఆ పార్టీ స్థానిక పదవులు భర్తీ చేయవలసి ఉంది పాతపట్నం నియోజిక వర్గం లో కొత్తూరు మండలం టీడీపీల రెండు వర్గమున్నాయి ఇది కాదనలేని వాస్తవం ఒకటి పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అగతముడి బైరాగి నాయుడు.వర్గం. ఇక రెండోది టీడీపీ నాయుకులు వైస్ఎంపీపీలో తుగెడ్డ తులదివరప్రసాద్ రావు వర్గం. పాతపట్నం నియో జక వర్గంలో జనాభా, ఓట్లు పరంగా పెద్ద మండలం కొత్తూరు ఎవరు తనను కలిస్తే. వారికి అనుకులంగా మాట్లాడుతూ తానొవ్వక నొప్పించక అన్నట్లు ఎంఎల్ఏ మామిడి గోవిందరావు పార్టీలోని రెండు వర్గాలను సర్దిచెప్పు. కుంటూ వచ్చారు కాగా ఇప్పుడు పార్టీ సంస్తాగత ఎన్నికలు వచ్చాయి. కొత్తూరు మండల టీడీపీ అధ్యక్షులుగా పైన చెప్పినట్లు ఒకటో వర్గం నుండి మధనాపురం మాజీ సర్పంచ్ అగ తముడి మాధవ్ రావు కుంటీభద్ర. మాజీ సర్పంచ్ అగతమూడి అరుణ్ కుమార్ల పెర్లును ఎంఎల్ఏ మామిడి పరిశీలిస్తున్నట్లు. విశ్వసనీయ సమాచారం కాగా రెండో వర్గం నేత లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు కూడా సదరు పథవికి ఓ రెండు పేరు లను. పరిసిలన కోసం ఎంఎల్ఏ మామిడికు మామిడి కి అందజేసినట్లు సమాచారం ఇక కొత్తూరు మండల టీడీపీ అధ్యక్షు లు ఎవరన్నది.? బాల్ ఎంఎల్ఏ మామిడి గోవిందరావు కోర్టు లో ఉంది అది తేలేది టీడీపీ ఏడాది పండగ మహానాడు కు ముందుగానే!?

పంటలకు రసాయనాలు వాడొద్దు : ఏపిఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర - మందస : గ్రామీణ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం ప్రగతికి రైతులందరూ పూర్తి అవగాహన పొంది, పొలంలో అతిగా రసాయనాలు వాడొద్దని, పంటల బాగుకు సేంద్రియ కషాయాలే వాడాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. సోమవారం మందస మండలం చిన్న బరంపురంలో సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు, మెట్ట మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ రైతుల అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం కూర్మా రావు మాట్లాడుతూ పంటలకు రసాయనాలు వాడడం వలన అనేక నష్టాలు ఉన్నాయని, కషాయాలే వాడుకుంటే నేల తల్లి సారవంతంగా ఉంటుందన్నారు. ఆరోగ్యానికి నవధాన్యాలు ఎంతో మేలు చేస్తాయని, ప్రధాన పంటతో పాటు ఈ నవధాన్యాల మొక్కలు పొలంలో పుట్టడం వల్ల పైరుకు మేలు చేసే సూక్ష్మజీవులు వాటి వేళ్ళు ద్వారా నేల గుళ్ళ బారి వాన పాములు లాంటి మిత్ర పురుగులు అభివృద్ధి చెందుతాయని వివరించారు. పచ్చి రొట్ట ఎరువులు, కుళ్ళిన పేడ ,పశువుల ఎరువు, పెంటగత్తం, ఉపయోగిస్తూ, యూరియా లాంటి రసాయనాలను బాగా తగ్గించాలని, క్రిమిసంహారక మందులకు బదులు ఘనజీవామృతం, గోమూత్రంతో కూడిన వేప, సీతాఫలం మొదలగు కషాయాలే పంటల అభివృద్ధికి ముద్దని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ముగ్గురు రైతులను గుర్తించి సర్పంచ్ గారి ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు మెట్ట శారద, క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు, వి.వో.ఏ. నాగమణి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.సి.ఆర్ .పి.లు కృపాసింధు, లక్ష్మణరావు, బాలకృష్ణ, ఐ.సి.ఆర్ .పి. లు భారతి, కరుణ, కళ్యాణి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు తో పాటు ప్రకృతి వ్యవసాయ రైతులు, మహిళలు పాల్గొన్నారు.

బురద గుంట గా మారిన శివరాం పురం వీధి రోడ్డు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామం వీధి రోడ్డు బురద గుంటగా మారింది.సోమవారం రాత్రి కురిసిన వర్షానికి నీరు రోడ్డు పై నిలిచి పోయి బురద మయమైంది. ఈ గ్రామంలో ప్రధానరహదారులు సిమెంట్ రోడ్లు వేసినప్పటికి గండు రామారావు ఇంటి నుంచి చివరి వీధివరకు సిమెంట్ రోడ్డు వేయక పోవడం తో చినుకు పడితే చాలు చిత్తడి, చిత్తడిగా తయారవుతుంది. గతప్రభుత్వం హయాంలో నుంచి ఈ వీధికి సిమెంట్ రోడ్డు వేయాలని అనుకున్న కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక మండల కేంద్రం లో అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు వేసినప్పటి కి పంచాయతీ లో హేమ్లెట్ గ్రామం అయినా శివరాం పురంలో ఈ ఒక్క వీధి రోడ్డు సిమెంట్ రోడ్డు వేయక పోవడం తో వీధి వాసులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ఈ వీధి రోడ్డు పక్కా రహదారి గా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రతి ఇంటికి తాగు నీరందించేదుకు చర్యలు

మున్సిపల్ కమిషనర్ నడిపెన రామరావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి తాగునీరు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాల యంలో సచివాలయం ఎమినిటీ, ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దానం ప్రాజెక్టు నుండి మున్సిపాలిటీకి ఇటీవల ప్రభుత్వం కేటాయించిన ఫైవ్ ఎం.ఎల్.డి మంచినీటిని 31 వార్డులలో అన్ని వీధులలో మంచినీళ్లు సరఫరా చేసే విధంగా ప్రణాళికలు రూపొందించమన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆదేశాల మేరకు జంట పట్టణాలలో మంచినీటి పైపులైన్లను, ఇంటింటికి మంచి నీటి కుళాయిలను ఏర్పాటు చేయడానికి త్వరలోనే ప్రణాళిక రూపొందించి దశల వారీగా నిరంతరం మంచినీటిని ప్రజలకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చూస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి వీధిలో ప్రతి ఇంటిని సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ధృవపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఏపీ మోడల్ స్కూల్లో ఆరో తరగతి ఫలితాలను (లిస్ట్) నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని, త్వరలో జాయినింగ్ తేదీని ఫోన్ ద్వారా తెలియజేయబడుతుందని, జాయినింగ్కు ముందు జరిగే సర్టిఫికెట్ తనిఖీ కొరకు ధృవపత్రాలూ ద్ధంగా ఉంచుకోవాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కుల ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మూడు పాస్పోర్ట్ ఫోటోలు, విద్యార్థి, తల్లి, తండ్రి ఆధార్ కార్డులు, రేషన్ కార్డ్, రికార్డ్ షీట్, ఈడబ్ల్యుఎస్ అప్లై చేసిన ఓపెన్ కేటగిరి వారికి మాత్రమే ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్, ఒరిజినల్ సర్టిఫికెట్ల తాలూకా ఫోటో స్టాట్ ప్రతుల సెట్ ఒకటి, సర్టిఫికెట్లు ఉంచుకునే ఏ4 సైజ్ పాలిథిన్ కవర్ తదితర వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.

చింతామణి అమ్మవారికి చల్లదన మహోత్సవం

విశాలాంధ్ర - కవిటి : ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం కవిటి శ్రీ చింతామణి అమ్మవారికి చల్లదన మహెూత్సవంను మంగళవారం ప్రగడపుట్టుగ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి సాయింత్రం అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దలను మేళతాళాలు, కాళీకా నృత్యాలు, పలు వేషధారణలతో గ్రామంలో ఊరేగించి, అనంతరం కవిటి అమ్మవారి గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్, నీలోత్పల దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఉచితంగా కంప్యూ టర్ సెక్షన్ అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ దెవలప్మెంట్ దోహ దపడు తుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి తెలిపారు. స్థానిక పాలిటెక్నిక్ కళా శాలలో ఉచితంగా మూడు నెలల పాటు స్కిల్ దెవ లప్మెంట్ ద్వారా శిక్షణ అందించనున్నట్లు వివరించా రు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వివిధ పారి శ్రామిక సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించను న్నామని అన్నారు. తరగతి పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం 75690 77449 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

నాడు నిలిపేశారు..నేడు నిర్మిస్తున్నారూ...!

- చేతులు మారిన ఇంటి పట్టా - ఓటు లేదని తొలగించారు

- అర్హులకు అందని పథకాలు - పలుకుబడిదే ప్రాధాన్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఎన్నికలకు ముందు నాయకులు తమ ప్రసంగాల్లో అర్హులకు అన్యాయం జరిగిందని ఊదరగొట్టే ఉప న్యాసాలు చేసి అందల మెక్కాక ప్రసంగాలను, ఇచ్చిన హామీలను నేతలు పట్టించుకోరు అనేందుకు ఉదాహ రణలు కో కొల్లలు. అధికారం కోసం ఆప సోపాలు పడుతూ అలవికాని హామీలను సైతం గుప్పిస్తారు. తీరా పదవి చేపట్టిన తర్వాత హామీలు గుర్తుకు రావ న్న విషయం ఇక్కడ సుస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ గ్రామం పేరు చెపితే జిల్లాలోనే కాదు ఆ సామాజిక వర్గం ఏ ప్రాంతంలో ఉన్న ఆ ఊరి పిలుపు జనులకు పులకరిస్తుంది. ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి 35 ఏళ్ల పాటు పార్లమెంటుకు ప్రాతి నిధ్యం వహించి తన కుటుంబ సభ్యులు సైతం ఎమ్మెల్యేగా, మున్సిపల్ చైర్మన్గా, సర్పంచులు సమితిని పాలించిన వ్యక్తుల జన్మస్థలం ఆ గ్రామం. ఆ గ్రామం హక్కులపేట శ్రీనివాస చార్యుల పేట గ్రామంలో స్వర్గీ య బొడ్డేపల్లి రాజగోపాలరావు తనయుడు స్వర్గీయ బొడ్డేపల్లి చిట్టిబాబు నేతృత్వంలో భూమిలేని నిరు పేదలకు గ్రామంలో ఇంటి స్థలాలను మంజూరు చేశారు. ఆ ప్రాంతంలో కొంతమంది చిన్న చిన్న నిర్మాణాలు చేసుకుంటూ జీవనం సాగించారు. చేనేత కార్మికులు కొందరు బ్రతుకు జీవుడా అంటూ పట్టు చేత పట్టుకుని వలస ప్రయాణం చేపట్టారు. సుమారు రెండున్నర దశాబ్దాలు కావడంతో వారి పేరుని ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తున్నామని స్థానిక నాయకత్వం ప్రకటించింది. దీంతో హైదరాబాదులో ఉన్న వ్యక్తి తన కుటుంబం పేరట ఉన్న పట్టాను తనకు ఇప్పించాలని ఇక్కడ జీవనం కష్టంగా ఉందని ప్రాధేయపడ్డాడు. అయిన ప్పటికీ కనికరించని స్థానిక నాయకత్వం ఒక వ్యాపారి చేతికి ఆ మూడు పట్టాలను అప్పగించారు. మూడేళ్ల క్రితం అక్కడ నిర్మాణాలు చేపడతామని కొంతమంది పేదలు నియోజకవర్గ పెద్దలను ఆశ్రయించారు. స్థాని కంగా నిర్మాణాలు చేపట్ట వద్దంటూ సచివాలయ వ్య వస్థ ద్వారా వారికి హుకుం జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణా నికి ఒక కూరగాయల వ్యాపా ఉపక్రమిస్తున్నారు. అప్పుడు ఉన్న అభ్యంతరం ఇప్పుడేమైందంటూ స్థానికులు లోలోన మదన పడుతున్నారు.

ఓటు లేదని తొలగించారు... గత ఎన్నికలలో ఆధార్ కార్డు లింక్ కావడంతో తన ఓటు తొలగించారని అల్లక మల్లేష్ వాపోయారు. ఊ ర్లో ఓటు లేని వారికి పట్టా ఎందుకని ఆ స్థలాన్ని వేరొ కరికి స్థానిక నాయకత్వం అందించారు. చేనేత పను లు లేక వలస పోయినప్పుడు తిరిగి స్వగ్రామానికి వస్తామన్న ఆశ్రయం కల్పించడం లేదని ఓటు హక్కు ప్రమాణికమా అంటూ ఆవేదన చెందుతున్నాడు.

చేతులు మారిన పట్టా... అప్పటి పాలకులు బొడ్డేపల్లి చిట్టిబాబు నేతృత్వంలో నాటి సర్పంచ్ తమ్మినేని చంద్రరావు ఆధ్వర్యంలో అల్లక మల్లేష్ పేరున పట్టా ఇచ్చారు. పేదరికం వెంటా డటంతో కుటుంబం వలస బాట పట్టింది. దీంతో స్థానిక నాయకులు ఆ పేరును తొలగించి దవల మల్లేసుకు అందించారు. అక్కడ ఉన్న మూడు ఖాళీ స్థలాలను ఆయన పేరుకే ఇచ్చారని ఇప్పుడు నిర్మాణానికి ఉప క్రమిస్తున్నారు. మూడేళ్ల క్రితం సచివాలయ వీఆర్వో పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వడానికి నిరాకరించారు. ఆ విఆర్ఓ ని వేరే ప్రాంతానికి బదిలీ చేసి ప్రస్తుత సచి వాలయం ద్వారా పేరు మార్చి పొజిషన్ సర్టిఫికేట్ తీసుకున్నట్లు తెలిసింది.

అర్హులకు అందని పథకాలు... పాలకులు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి తీరా గద్దెనెక్కిన తర్వాత నిజమైన అర్హులను విస్మరి స్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎస్ ఆర్ సి పేట కాలనీలో చేనేత కార్మికుడు పేదరికంలో మగ్గిపోయి వలస పోతే, ఓటు లేదనే ఉద్దేశంతో నిజమైన అర్హు డికి పథకాన్ని అందించకుండా పక్కదారి పట్టించారన్న విమర్శలు ఉన్నాయి. పాలకులు ఎవరైనా పేదలకు అండగా ఉండాలన్న కనీస రాజనీతి ధర్మాన్ని పాటిం చలేదన్న వాదన వినిపిస్తోంది. ఏది ఏమైనప్పటికీ నిజమైన అర్హులకి ప్రభుత్వ పథకాలు చెరువు చేసి వారి గుండెల్లో నేతలు స్థావరాలు ఏర్పాటు చేసు కోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో అంటున్నారు.